



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 196

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 13 డిసెంబరు 2023


## పకడ్బందిగా పది, ఇంటర్ పరీక్షల నిర్వహణ - సి.ఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, కలంకౌంటర్ :** త్వరలో జరుగనున్న పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను అత్యంత పకడ్బందిగా, ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. గతంలో జరిగిన పేపర్ లీకేజీలు, ఇతర ఇబ్బందులను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, పరీక్షల సమయంలో విద్యార్థులు ఏమాత్రం ఒత్తిడికి లోను కాకుండా ఉండే విధంగా సాఫీగా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. నేడు డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విద్యా శాఖ పై సి.ఎం. సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత విద్యా శాఖ కమీషనర్ నవీన్ మిట్టల్, విద్యా శాఖా కార్యదర్శి వాకాటి కరుణ, సి.ఎం .ఓ కార్యదర్శి శేషాద్రి, విద్యా శాఖా కమీషనర్ దేవసేన లు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో పనిచేస్తున్న విశ్వ విద్యాలయాల పనితీరుపై సవివరమైన నివేదిక అందచేయాలని అధికారులను రాష్ట్ర ము ఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విశ్వ విద్యాలయాల పనితీరుపై సవివరమైన నివేదికతోపాటు, రాష్ట్రంలో ఎక్కడ జూనియర్ కళాశాలలు అవసరం ఉన్నాయో వాటి వివరాలు వెంటనే సమర్పించాలని కోరారు. ప్రధానంగా బాలికల కోసం జూనియర్ కళాశాలలు ఎక్కడ అవసరమో పరిశీలించి వాటికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని స్పష్టం చేశారు.






## నష్టపోయిన ప్రతిరైతునూ ఆదుకునేలా చర్యలు

● రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ● సంక్రాంతి లోగా ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందాలి ● దెబ్బతిన పంటలపై, రంగుమారిన వరి ధాన్యం కొనుగోలుపై సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్ష



**తాడేపల్లి,కలంకౌంటర్ :** ఇటీవల తుపాను కారణంగా దెబ్బతిన పంటలపై, రంగుమారిన వరి ధాన్యం కొనుగోలుపై సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తుపాను బాధిత ప్రాంతాల్లో రైతులను ఆదుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకుంటుందన్న భరోసా వారిలో కల్పించాలన సీఎం ఎమ్మెల్యేలను ఆదేశించారు. రంగు మారిన, తడిసిన ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేస్తోందని స్పష్టంచేశారు. ప్రతి గింజను కూడా కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, ఇదే విషయాన్ని రైతు సోదరులందరికీ తెలియజేసి, వారిలో భరోసాను నింపాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో లిబరల్‌గా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. కొన్ని నిబంధనలు సడలించి అయినా రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతుల వద్దనున్న ధాన్యాన్ని కొనుగోలుచేసి మిల్లులకు పంపే బాధ్యతను పౌరసరఫరాల శాఖ అధికారులు తీసుకుంటారని, ఆర్బీకేల వారీగా ఈ కొనుగోళ్లు జరుగుతాయని కూడా సీఎం చెప్పారు. ఇదే సమయంలో సంబంధిత అధికారులకు దీనికి సంబంధించి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. అంతేకాక సకాలంలోనే వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేందుకు ఇప్పటికే అన్నిరకాల చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని కూడా సీఎం వివరించారు. అలాగే పంట నష్ట పోయిన వారికి వైయస్సార్ ఉచిత బీమాకింద వారికి పరిహారం అందించడానికి అనుసరించాల్సిన ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టి నష్టపోయిన ప్రతిరైతునూ ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభించారా అని అధికారులను ఆరా తీసిన సీఎం ఈ నెల 11 నుంచి 18 వరకు ఎన్యూమరేషన్ జరుగుతోందని, 19 నుంచి 22 వరకు సోషల్ ఆడిట్ కోసం ఆర్బీకేలలో లిస్టులు అందుబాటులో ఉంచుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. ఆ తర్వాత 23 నుంచి 25 వరకు సవరణలు, అభ్యంతరాల స్వీకరణ అనంతరం 26న జిల్లా కలెక్టర్లు తుది జాబితాలు ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. సంక్రాంతి లోగా ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందాలని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో సీఎం అధికారులకు సూచించారు. మంత్రి జోగి రమేష్, ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు కొడాలి నాని, పేర్ని నాని, వల్లభనేని వంశీ, సామినేని ఉదయభాను, సింహాద్రి రమేష్, వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ సి.హరికిరణ్, పౌరసరఫరాల శాఖ ఎండీ వీరపాండ్యన్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్, సీఎంవో అధికారులు హాజరయ్యారు.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





**తిరుమల,కలంకౌంటర్ :** తిరుమల శ్రీవారిని మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర నూతన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దర్శించుకున్నారు. స్వామివారి నైవేద్య విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్న వారికి టీటీడీ అధికారులు స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం హుండీలో కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించారు, ఈ సందర్భంగా ఆలయ రంగనాయకుల మండపంలో భట్టి విక్రమార్క కుటుంబానికి పండితులు వేద ఆశీర్వచనం చేశారు. టీటీడీ ఈఓ ధర్మారెడ్డి శేషవస్త్రం తో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను, 2024 టీటీడీ డైరీ, క్యాలండర్ ను అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా రెండు తెలుగు రాష్ట్రాలపై ఉండాలని, రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మకమైన అద్భుతమైన తీర్పును ఇచ్చారని, తాను నిర్వర్తించే ఆర్థిక శాఖలో ఆర్థిక వనరులు అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని, పార్టీ పరంగా ఆరు గ్యారింటిలను నేరవేస్తామని భట్టి విక్రమార్క మీడియాతో అన్నారు.



## అంగన్వాడీ కార్యకర్తల ధర్నా మద్దతుగా పాల్గొన్న టిడిపి నాయకులు వెనిగండ్ల రాము



**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తల ధర్నా..... మద్దతుగా పాల్గొన్న టిడిపి నాయకులు వెనిగండ్ల రాము, సిపిఎం నాయకులు. అంగన్వాడీ కార్యకర్తలతో ముఖాముఖిగా మాట్లాడుతూ, సమస్యలు తెలుసుకున్న వెనిగండ్ల రాము. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడి కార్యకర్తల సమస్యలను చంద్రబాబు పరిష్కరిస్తారని హామీ. వెనిగండ్ల రాము కామెంట్స్ సమాజానికి అంగన్వాడీ మహిళలు చేసే సేవలు ఎనలేనివి.... ఎంతో ముందు చూపుతో అంగన్వాడీ వ్యవస్థను చంద్రబాబు ఏర్పాటు చేశారు. కనీసం వేతనం కూడా ఇవ్వకుండా అంగన్వాడీలతో వైసీపి ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుంది. జగన్ రెడ్డి పాలనలో వ్యవస్థల మీద గౌరవం లేదు....బాధ్యతగా పని చేసేవారికి గుర్తింపు లేదు. వేలాది మంది గొంతెత్తి అరుస్తున్న ప్రభుత్వంలో కదలికలేదు..... అంగన్వాడీ వ్యవస్థను సృష్టించిన చంద్రబాబే సమస్యలు పరిష్కరిస్తారు.

## కెఎల్ యులో ఈ నెల 23న సిల్వర్ జూబిలీ వేడుకలు..



**గుంటూరు,కలంకౌంటర్ :** కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో సిల్వర్ జూబిలీ వేడుకలకు సర్వం సిద్ధమయ్యాయని పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.కావ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1994-1998 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులందరికీ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబిలీ వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఈ సందర్భంగా ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావుల చేతుల మీదుగా సిల్వర్ జూబిలీ వేడుక పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ 25 సంవత్సరాల కాలంలో కలుసుకోలేకపోయిన వారంతా ఈ నెల 23న కెఎల్ వర్శిటీలో ఒకే వేదిక మీద కలుసుకునే సదవకాశం వచ్చిందని ఆమె పేర్కొన్నారు. కెఎల్ పూర్వ విద్యార్థులందరూ దేశ విదేశాల్లో మంచి మంచి స్థాయిల్లో స్థిరపడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, పూర్వ విద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కె.సోని తదితరులు పాల్గొన్నారు.

## నున్న శ్రీ కాశీవిశేశ్వరస్వామి ఆలయంలో వైభవోపేతంగా దీపోత్సవం



**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** కార్తీకమాసం ముగింపును పురస్కరించుకుని విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీక దీపోత్సవాన్ని మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైన ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ అరుణ సమక్షంలో ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్, పండితులు దత్తు, రామకృష్ణ, వినాయక్ వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రారంభమైంది. తొలుత ఆకాశ దీపాన్ని వెలిగించిన అనంతరం ఆలయంలోనూ, ప్రధాన రహదారిపైనా భక్తులు దీపాలను వెలిగించారు. ఈ సందర్భ ఈ సందర్భంగా సత్యనారాయణపురానికి చెందిన కనకదుర్గా నృత్య మందిర్ ఆధ్వర్యంలో చిన్నారులు భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలు ఇచ్చారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ కార్యక్రమం



**పొన్నలూరు, కలంకౌంటర్ :** పొన్నలూరు మండలం లో ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ పంచాయితీ సెక్రటర్లకు అందజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ కొండ బత్తినమాధవ్, జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు పల్లపోలు బాల కోటి రెడ్డి, జె సిస్ కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి ఎంపీడీవో కల్పన సిరిగిరి గోపాల్ రెడ్డి, పల్లపోతు రమేష్ పాల్గొన్నారు.

# ప్రజావాణికి అనూహ్య స్పందన

● వినతులు స్వీకరించిన రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ





**హైదరాబాద్,కలంకౌంటర్ :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి అనూహ్య స్పందన లభించింది. అర్జిదారుల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ప్రజావాణి కి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని , వారి అర్జీలను తీసుకున్నారు. ప్రతి అర్జికి ఒక నంబర్ ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. అలాగే అర్జిదారుల రిఫరెన్స్ కొరకు వారి సెల్ ఫోన్ నంబర్ కు సంక్షిప్త సందేశం పంపుతున్నట్లు తెలిపారు. ప్రజావాణి నిర్వహణను జలమండలి ఎం.డీ దాన కిషోర్, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి ముషారఫ్ అలీ, ఆయుష్ డైరెక్టర్ హరిచందన, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు. మహాత్మా జ్యోతి బా పూలే ప్రజాభవన్ నందు ఇకనుండి వారానికి రెండు రోజులు పాటు ప్రజావాణి నిర్వహించనున్నట్లు ప్రజాభవన్ అధికారులు వెల్లడించారు. ప్రతి మంగళవారం , శుక్రవారం రోజుల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి జరుగుతుంది. ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుండి విజ్ఞాపనలు ఇచ్చుటకు ప్రజాభవన్ కు చేరుకోవాలని అర్జిదారులకు అధికారులు సూచించారు. ఈ శుక్రవారం 15 వ తేదీన ప్రజావాణి వుంటుందని అధికారులు వెల్లడించారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

● ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీ



**గుంటూరు,కలంకౌంటర్ :** కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డిని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం కలిశారు. ఆప్కాస్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మిగిలిన సమస్యలు కూడా ప్రభుత్వం పరిష్కరించాలని కోరింది. మహాసభ జ్ఞాపికను నూతన కమిటీ అందచేసింది. కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీ మంగళవారం తాడేపల్లి లో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారె డ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం రాష్ట్ర స్థాయిలో జరి గిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహా సభలో ఎన్నికైన నూతన రాష్ట్ర కమిటీ ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీ ఆప్కాస్ ఏర్పాటు చేసి ఉద్యోగులకు భరోసా కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఏజెన్సీల చేతిలో నలిగిపోతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రక్షించి ఆప్కాస్ ఏర్పాటు చేయడం పట్ల ఉద్యోగులకు ఊరట కలిగిందని రాష్ట్ర కమిటీ ఆయనకు తెలియజేస్తూ మిగిలి ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించాలని సజ్జల రామకృష్ణారెడ్డిని కోరింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మిగిలిన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రథమ మహాసభ జ్ఞాపికను అందజేసింది. ఈ కార్యక్రమంలో నూతన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కే సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు, ట్రెజరర్ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు సంపత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మధు, ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు, వీఆర్ఏల రాష్ట్ర సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వెంటనే వాహనాలు ఏర్పాటు చేసి మిల్లులకు తరలించాలి

● జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** రహదారులపై ఉన్న ధాన్యాన్ని వెంటనే వాహనాలు ఏర్పాటు చేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం సేకరణ, ఓటర్ల జాబితా సవరణ, లంక భూముల పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారని, రెండు లేదా మూడు రోజులు అవగానే ఆ ధాన్యాన్ని వాహనాలకు ఎక్కించి ఆన్లైన్ ద్వారా మ్యాపింగ్ చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యాన్ని ఎక్కువ రోజులు రహదారులపై ఆరబెట్టకోకుండా ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఆరబెట్టుకున్న ధాన్యాన్ని తరలించేందుకు వాహనాలు లేవని, ఎవరు పట్టించుకోవడంలేదని ఆరోపణలు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. వాహనాల కొరత ఎట్టి పరిస్థితుల్లో రాకూడదని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు, వీఆర్వోలు గ్రామాల్లో విస్తృ తంగా పర్యటించి రైతులతో మాట్లాడాలని, ధాన్యం ఎలాగుంది విచారిం చాలని, వారికి ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా కల్పించాలన్నారు. మిచౌంగ్ తుఫాను వలన దెబ్బతిన్న పంటల నష్టం వివరాలను ముమ్మరంగా ఎన్యుమరేషన్ చేపట్టి 18వ తేదీ కల్లా పూర్తి చేయాలన్నారు. ఆ వివరాలను 22వ తేదీ వరకు రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కోసం అందుబాటులో ప్రదర్శించాలన్నారు. తుఫాను కారణంగా మొదట్లో ఆఫ్లైన్లో వాహనాలను మిల్లులకు కేటాయించడం జరిగిందని, ఇకపై ఆన్లైన్లో మాత్రమే మిల్లులను మ్యాపింగ్ చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9వ తేదీ వరకు స్వీకరించిన వివిధ రకాల దరఖాస్తుల వివరాలను తెలియజేస్తూ బిఎల్ఓల నుండి ధ్రువీకరణ పత్రం వెంటనే పొందాలన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు చేర్పుల కోసం వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. లంక భూముల ఈ కే వై సి చేయడంలో నాగాయలంక వెనుకబడి ఉందని ఇకనైనా పురోగతి సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలికాన్ఫ రెన్సో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఉయ్యూరు ఆర్డిఓ డి రాజు, మచిలీపట్నం గుడివాడ ఆర్డీవోలు ఎం వాణి, పద్మావతి, డిఎస్ఓ పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, తహసీల్దారులు కమిషనర్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కొండేపి లో అంగన్వాడీల ఆందోళన

● నియోజకవర్గ వ్యాప్తంగా సమ్మెకు దిగిన అంగన్వాడీలు



**కొండేపి, కలంకౌంటర్ :** ప్రభుత్వానికి అంగన్వాడీల కు మధ్య చర్చలు విఫలం కావడంతో మంగళవారం నుండి అంగన్వాడీలు సమ్మెకు దిగి ఆందోళన బాట పట్టారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ హెల్పర్స్. న్యాయమైన తమ డిమాండ్ల సాధనకై కొండేపి లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడిఆఫీసు నందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ 15000/- ఇస్తాను అని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆ హామీ ఇంకా నెరవేరలేదని అన్నారు. పక్క తెలుగు రాష్ట్రమైన తెలంగాణలో.అంగన్వాడీ వర్కర్స్ కి 17000/- రూ ఇస్తున్న నేపథ్యంలో. ఆంధ్రప్రదేశ్లోని అంగన్వాడీ టీచర్స్ లకు కనీస వేతనం 24000/- ఇవ్వాల్సిందిగా వారు డిమాండ్ చేశారు.సిఐటియు. ఆధ్వర్యంలో. అంగన్వాడి స్కూల్ మూసివేసి కనీస వేతనాల పెంచాలంటూ ధర్నా నిర్వహించారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు అమ్మబడి పథకం వర్తించేలా సీఎం జగన్ చొరవ తీసుకోవాలని తెలియజేశారు. కనీసం అంగన్వాడి స్కూల్ లకు గ్యాస్ సిలిండర్ కి ప్రభుత్వం డబ్బులు చెల్లించట్లేదని. అంగన్వాడీలే సొంతగా కొనుక్కొని పిల్లలకు వండి పెడుతున్నారని తెలిపారు. ఈ ధర్నాలో పొన్నలూరు మండల అంగన్వాడి కోశాధికారి. ఎం . పోలమ్మ. సిఐటియు జిల్లా నాయకులు. జి శ్రీనివాసులు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు. కేజీ మస్తాన్. కొండపి సెక్టార్ పరిధిలోని. అంగన్వాడీ టీచర్లు ధర్నా లో పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకుంటున్న చంద్రబాబు



**విజయవాడ,కలంకౌంటర్ :** టీడీపీ అధినేత చంద్రబాబు ఆలయాలను సందర్శిస్తున్న సంగతి తెలిసిందే. ఈరోజు తన భార్య నారా భువనేశ్వరితో కలిసి ఆయన తమిళనాడు కాంచీపురం జిల్లా శ్రీపెరుంబుదూరుకు వెళ్తున్నారు. అక్కడ ఉన్న శ్రీరామానుజర్ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని చెన్నై నగర టీడీపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. ఈ మధ్యాహ్నం 2.30 గంటలకు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి చంద్రబాబు ప్రత్యేక విమానంలో బయల్దేరి చెన్నైకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీపెరుంబుదూరుకు వెళ్తారు. దర్శనం అనంతరం చెన్నై చేరుకుంటారు. అనంతరం 8.50 గంటలకు విజయవాడకు విమానంలో బయల్దేరుతారని చంద్రశేఖర్ వెల్లడించారు.

## విశాఖకు రాజధాని తరలింపుపై హైకోర్టులో విచారణ



**వెలగపూడి,కలంకౌంటర్ :** అమరావతి నుంచి విశాఖపట్నానికి క్యాంపు ఆఫీస్ల ముసుగులో రాజధాని తరలింపు పిటిషన్పై మంగళవారం ఏపీ హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. రాజధాని ఆఫీసులు ప్రస్తుతం తరలించడం లేదని, ఆఫీస్లు తరలిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం అపోహ మాత్రమేనని హైకోర్టులో ఏపీ ప్రభుత్వం అఫిడవిట్లో తెలిపింది. పిటిషన్ను త్రిసభ్య ధర్మాసనం ముందుకు పంపాలని రిజిస్ట్రీలో అప్లికేషన్ ఇచ్చినట్లు ప్రభుత్వ న్యాయవాది పేర్కొన్నారు. విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేయాలని న్యాయవాది కోరారు. కార్యాలయాల తరలింపుపై ప్రభుత్వం నుంచి స్పష్టత ఇవ్వాలని హైకోర్టు న్యాయమూర్తి సోమవారం ఆదేశించారు. ఆఫీస్లు తరలించడం లేదని హైకోర్టుకు ఏపీ ప్రభుత్వం సమాచారమిచ్చింది. కేసు విచారణను వచ్చే సోమవారానికి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

**ఫైబర్ నెట్ కేసు విచారణను వచ్చే నెలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు**

ఏపీ ఫైబర్ నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో ఈ రోజు విచారణ జరిగింది. తదుపరి విచారణను జనవరి 17కి జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేదిలతో కూడిన ధర్మాసనం వాయిదా వేసింది. కేసుకు సంబంధించి ఇటు చంద్రబాబు కానీ, అటువైపు ఏపీ ప్రభుత్వం కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని సూచించింది. చంద్రబాబు తరపున సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. మరోవైపు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ ను క్వాష్ చేయాలని కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడాల్సి ఉంది. ఈ కేసులో తీర్పు ఇతర కేసులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

## కులగణన లో కులం దాచకుండా చెప్పండి



**గుడివాడ,కలంకౌంటర్ :** రాష్ట్రప్రభుత్వం వాలింటర్ సచివాలయ సిబ్బంది తోకలిపి ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడతున్న కులగణన కార్యక్రమంలో భాగంగా ఇంటిదగ్గరకు వచ్చినప్పుడు పూసలకులంలో పుట్టిన ప్రతిఒక్కరుతప్పనిసరిగా పూసల అనిచెప్పండి. మనకుఏఉపకులము లేదు కొందరు ఉపకులము కృష్ణ బలిజ అని చెప్పండి అని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు అది తప్పు. కృష్ణబలిజ కులం BC A పూసల కులం BC D పూసల కులం డి ఎన్ టి లో ఉంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లిస్ట్ లోసంచారజాతుల లిస్టులో ఉన్నది .కృష్ణ బలిజ సంచారజాతులుకాదు . గత ప్రభుత్వాల అవగాహన లోపంవల్ల కార్పొరేషన్ కలిపి ఇవ్వటం జరిగింది.. ఈ విషయం అవగాహన క ల్పించాలని ఆంధ్రప్రదేశ్ పూసలసంఘం రాష్ట్ర అధ్యక్షులు కంభం వెంకటేశ్వర్లు పత్రికా ప్రకటన లో తెలిపారు.

## ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చినంత మాత్రాన ఏమీ జరగదు : సీపీఐ నారాయణ



**తిరుపతి,కలంకౌంటర్ :** ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చినంత మాత్రాన ఏమీ జరగదని వైసీపీ అధిష్ఠానాన్ని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. "తెలంగాణలో మాదిరిగానే ఏపీలో కూడా ప్రభుత్వం మార్పు తప్పదు. జగన్ పాలనలో అహంకారం, నియంతృత్వం పెరిగిపోయింది. ఆయన హెలికాప్టర్లో తిరిగితే ప్రజల కష్టాలు ఎలా తెలుస్తాయి. సీఎం పర్యటన కోసం మనుషులను నిర్బంధించడం దారుణమ ని నారాయణ విమర్శించారు.

# జగనే ఎందుకు కావాలంటే





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నగర పాలక సంస్థ , 40 డివిజన్ కి సంబంధించి శ్రీ పాద కల్యాణ మండపం లో జరిగిన “ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే “ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి ,నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ,డిప్యూటీ మేయర్ శీలం భారతి ,మండల కన్వీనర్ మేకల సుబ్బన్న, 40 వ వార్డు ఇంచార్జ్ గోళ్ళ పాండురంగారావు వివిద డివిజన్ల కార్పొరేటర్లు,వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు



# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో విలువైనది : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో విలువైనదని, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకుని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడంపై కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రంలో లో ఓటు వేసే విధానాన్ని స్వయంగా డెమో ద్వారా సందర్శకులకు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కలిగించేందుకు కలెక్టరేట్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ప్రదర్శన కేంద్రంను ఏర్పాటు చేశామన్నారు. ఇదే తరహాలో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమం 40 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో బ్యాలెట్ యూనిట్,కంట్రోల్ యూనిట్, వి.వి ప్యాట్ లు ఉంటాయన్నారు. అదేవిధంగా ఇదే నమూనాను సంచార అవగాహన వాహనంలో ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని గ్రామాలలో తిప్పుతూ ప్రచారం చేస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రదర్శనలో తప్పనిసరిగా పాల్గొని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానం తెలుసుకుని నమ్మకాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఓటు వేసే విధానంపై ప్రజలకు ఏ విధమైన సందేహాలు ఉన్నా సరే అవగాహన కేంద్రం వద్ద ఉన్న ఎన్నికల నమోదు అధికారులను అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, కలెక్టరేట్ ఏవో రాధిక తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో..



**పిడుగురాళ్ల,కలంకౌంటర్ :** గురజాల నియోజకవర్గం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లి”విద్యార్థి మేలుకో భవిష్యత్ కాపాడుకో టిఎన్ఎస్ఎఫ్ పోస్టర్ ని విడుదల చేసిన గురజాల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కూరపాటి హనుమంతరావు మరియు గురజాల నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ నా యకులు పాల్గొనటం జరిగింది. యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడు తూ.. విద్యార్థులకు జగన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలులో జరిగిన అన్యాయంపై చైతన్యం తీసుకురావాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. నాడు-నేడు, పేరుతో పాఠశాలల్లో రంగులతో వేల కోట్ల దోపిడీ నిజం కాదా అని ప్రశ్నించారు ? విశ్వ విద్యాలయాలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేశారని మనబడి,నాడు నేడు,విద్యా కానుక, బై జ్యూస్ వంటి పథకాలను అడ్డంపెట్టుకుని దోచుకుంటున్నా రని, పీజీ విద్యార్థులకు ఫీజు రీయిమెంట్స్ రద్దు చేశారని మండిపడ్డారు. అలాగే విదేశీ విద్య,బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను నిర్వర్యం చేసి ఇటువంటి పథకాలను పట్టించు కోకపోవడంతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరం చేశారని వారు అన్నారు.విద్యార్థి లోకానికి జగన్ రెడ్డి చేసిన మోసాలపై గ్రామస్థాయి, మండల స్థాయిలో సభలు,సమావేశాలు , ర్యాలీలు,నిర్వహించి విద్యార్థులందరినీ ఏకతాటిపై తీసుకురావాలన్నారు. ప్రత్యేక హెూదా అంటూ విద్యార్థులను రెచ్చగొట్టి తీరా అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారని, రాబోయే రోజుల్లో విద్యార్థులు, నిరుద్యోగులు జగన్ రెడ్డిని ఇంటికి పంపించడం ఖాయమన్నారు. జగన్ రెడ్డి మోసాలను యువత ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కూరపాటి హనుమంతరావు, రాష్ట్ర కార్యదర్శి తురకా వీరాస్వామి, పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గడిపూడి శ్రీకాంత్, అధికార ప్రతినిధి దైద చినబాబు,నాగూర్,బాల, ఉమా, ఇమర్, నాగేంద్రబాబు,షఫీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కి మరలా జగనే సీఎం కావాలి - ఎంపీపీ మాధవ



**పొన్నలూరు, కలంకౌంటర్ :** రాష్ట్రాన్ని సంక్షేమ బాటలో నడపాలంటే ఆంధ్ర కి మరల సీఎం జగనే కావాలని పొన్నలూరు ఎంపీపీ కొండాబత్తిన మాధవ అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ పొన్నలూరు మండలం చెన్నిపాడు సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగింది .చెన్నిపాడు సచివాలయం లో 16,83’67,393 రూపాయల సీఎం జగన్ మోహన్ రెడ్డి గారు లిసచివాలయం - వాలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్న పథకాలు అందించిన విధానాన్ని వివరించారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి లబ్ధి పట్టిక (బోర్డ్ ) ను జే సి ఎస్ కన్వీనర్ పి టి రెడ్డి, ఎంపీపీ కొండాబత్తిన మాధవ, జడ్పిటీసి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ బాలకోటరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వర్ రెడ్డి, గుత్తి శారదమ్మ భాస్కర్ సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ బూచిరాజు మాల్యాద్రి,వెన్నపూసల శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ చైర్మన్ రమేష్ రెడ్డి పొన్నలూరు మండల సోషల్ మీడియా నాలి దత్త కుమార్, తన్నీరు మాలాద్రి, డీలర్ గురవయ్య, నాలి వంశీకృష్ణ,నాలి సుబ్బయ్య,గృహ సారథులు సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి



**కందుకూరు,కలంకౌంటర్ :** అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం ప్రాజెక్టు కార్యాలయం వద్ద కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అధ్యక్షులు రాజేశ్వరి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా అంగన్వాడీ ప్రాజెక్టు యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్సీ గౌస్ సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని గతంలో ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు యూనియన్ కార్యదర్శ ఎస్.కె.రాముతుంది సార్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె జరుగుతుందని అంగన్వాడీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ పిలుపుమేరకు అందరూ ఈ కార్యక్రమంలో హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులు సరస్వతి ప్రభావతి ఉమామహేశ్వరి జరీనా శశి కేశవ కుమారి అనురాధ తదితరులు పాల్గొన్నారు

# నల్లమోతు ప్రకాశరావు మృతి పట్ల వేదవ్యాస్ దిగ్భ్రాంతి

**పెడన,కలంకౌంటర్ :** పూర్వపు బంటుమిల్లి సమితి మాజీ అధ్యక్షులు కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ నల్లమోతు కోటి సూర్య ప్రకాశరావు మృతి పట్ల బూరగడ్డ వేదవ్యాస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలంగా ప్రజా జీవితంలో గడిపిన ప్రకాశరావుకు గ్రామీణ సమస్యల పట్ల మంచి అవగాహన ఉందన్నారు. తమ కుటుంబంతో ఆయనకు ఉన్న సన్నిహిత సంబంధాలను వ్యాస్ గుర్తు చేసుకున్నారు. ఇటీవల ఆయనను చేవెంద్ర లో కలసి యోగక్షేమాలు తెలుసుకున్నానని ఆ సందర్భంగా ఆయన తన పట్ల చూపిన అభిమానాన్ని మరచిపోలేను అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తెలిపారు. బుధవారం నాడు ప్రకాశరావు అంత్యక్రియలకు తాను హాజరవుతున్నట్లు తెలిపారు.

# ఆసుపత్రికి రావద్దు.. కేసీఆర్




**తెలంగాణ, కలంకౌంటర్ :** బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ బీఆర్ఎస్ కార్యకర్తలకు, అభిమానులకు సందేశం పంపారు. ప్రస్తుతం యశోద ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న మాజీ సీఎం కేసీఆర్.. తన ఆరోగ్య పరిస్థితి గురించి తెకుసుకొని పరామర్శించడానికి యశోద దవాఖానకు తరలివస్తున్న ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.. కేసీఆర్ మాట్లాడుతూ.. ‘తాను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నానని త్వరలో సాధారణ స్థితికి చేరుకుని మీ నడుమకే వస్తానని అప్పడిదాకా సంయమనం పాటించి యశోద దవాఖానకు రావొద్దని తనతో పాటు వందలాది మంది పేషెంట్లు హాస్పిటల్ లో ఉన్నందున మన వల్ల వారికి ఇబ్బంది కలగకూడదని ప్రజలను వేడుకున్నారు..

# రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్



**గుంటూరు,కలంకౌంటర్ :** మారు మూల గిరిజన ప్రాంతాల్లోని గిరిజనులకు ఓటరు గుర్తింపు కార్డుల జారీకై ప్రత్యేక డ్రైవ్ ను గిరిజన ప్రాంతాల్లో నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనాకు మంగళవారం విజ్ఞాపనను అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగానున్న గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకించి. పి.వి.టి.జి.లకు నివాసం ఉండే గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన యువత ఎంతో మంది ఉన్నారని, అయితే జీవనోపాదికై వారు పలు ప్రాంతాల్లో సంచారం చేస్తున్నందున, వారికెవరికీ ఓటరు గుర్తింపు కార్డుల లేవనే విషయాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దృష్టికి ఆయన తీసుకువచ్చారు. రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ముమ్మరంగా జరుగుచున్న నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకించి పి.వి.టి.జి. ప్రాంతాల్లో అర్హులైన యువతకు ఓటరు కార్డుల జారీకై ప్రత్యేకంగా ఓటర్ల నమోదు శిభిరాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని ఆయన కోరారు.

# గుడ్లూరు సిఐ సుబ్బారావుని అభినందించిన ఎస్పి తిరుమలేశ్వర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** గుడ్లూరు సీఐ సుబ్బారావుని నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తుఫాన్ సహాయక చర్యల్లో భాగంగా తీరం వెంబటి గ్రామాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి,వారిని పునరావాస కేంద్రాలకు తరలించి, రహదారుల మీద చెట్లు పడి ట్రాఫిక్ అంతరాయం కలిగిన సందర్భంలో వాటిని త్వరగా తొలగించి ట్రాఫిక్కును పునరుద్ధరించడంలో బాగా కష్టపడి పని చేశారని, అదేవిధంగా ప్రాపర్టీ రికవరీ కేసుల్లో బాగా పనిచేశారని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వాలి

● తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వాలని, దానికోసం తన వంతు కృషి చేస్తానని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హెూదాపై ప్రధాని హెూదాలో మన్మోహన్ సింగ్ హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఢిల్లీలో కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాలని పార్లమెంట్‌లో ప్రత్యేకహెూదా హామీ ఇచ్చారు. విభజన వేళ ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం బాధాకరం. ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నానని ఆయన అన్నారు. ఢిల్లీ తెలంగాణ భవన్‌పై మంత్రి కోమటిరెడ్డి రివ్యూ : ఢిల్లీ తెలంగాణ భవన్‌పై తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రివ్యూ నిర్వహించారు. 19 ఎకరాల ఉమ్మడి ఏపీ భూమిలో తెలంగాణ భవన్ నిర్మాణానికి సైట్ ఇన్స్పెక్షన్ చేస్తామన్నారు. ఎల్లుండి ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరిస్తామన్నారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం ఇప్పటికే ఆలస్యమైంది. మార్చిలోపు భవన్ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఉమ్మడి భవన్ ఆస్తుల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య వివాదం లేదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 58:42 శాతంలో పంపకాలు ఉంటాయన్నారు. డిజైన్లు ఖరారు చేసి టెండర్లు పిలిచి ఏప్రిల్ నాటికి తెలంగాణ భవన్ నిర్మాణ పనులు చేపట్టాలని భావిస్తున్నామన్నారు.

# నారా లోకేష్ ను బిసి సామాజికవర్గీయులు









**పాయకరావుపేట,కలంకౌంటర్ :** పాయకరావుపేట నియోజకవర్గం దేవవరంలో బిసి సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉత్తరాంధ్ర యాదవ సామాజికవర్గం ప్రజలు విద్య, ఆర్థిక, సామాజికంకగా చాలా వెనుకబడ్డాం. గొర్రెలు పెంపకం మా కుల వృత్తి. ఉత్తరాంధ్ర యాదవులను బిసీ–డి గ్రూపు నుండి బీసీ–బి గ్రూపులో చేర్చాలి. 50శాతం సబ్సిడీతో గొర్రెలు పెంపకందారులకు సబ్సిడీపై గొర్రెలు ఇప్పించాలి. 50ఏళ్లు నిండిన గొర్రెలు పెంపకందారులకు పెన్షన్ మంజూరు చేయాలి. గొర్రెలు పెంపకందారులకు రూ.10లక్షలు బీమా అందించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీ సంక్షేమాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని, బిసిల సంక్షేమానికి ఖర్చుచేయాల్సిన రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన బిసి ద్రోహి జగన్ అని ఆరోపించారు. జగన్ ప్రభుత్వ అరాచకాలపై ప్రశ్నించిన బిసి సోదరులను దారుణంగా హతమార్చారు. ఆదరణ పథకాన్ని రద్దు చేసి బీసీల్లోని కులవృత్తుల వారి ప్రయోజనాలు దెబ్బతీశాడు. గత టీడీపీ పాలనలో రూ.964కోట్లతో ఆదరణ పథకం ద్వారా 90శాతం సబ్సిడీపై పనిముట్లు అందించాం. మేం అధికారంలోకి వచ్చాక గొర్రెల యూనిట్లను సబ్సిడీపై అందిస్తామని హామీ ఇచ్చారు.

**నారా లోకేష్ ను కలిసిన మహిళలు :** పాయకరావుపేట నియోజకవర్గం గొడిచర్ల గ్రామంలో నియోజకవర్గ మహిళలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ప్రభుత్వం చెప్పే దిశచట్టంతో ఎవరికీ న్యాయం జరగడం లేదు. మహిళలు ఇంటినుంచి బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళల రక్షణకు పటిష్టమైన చట్టం తీసుకురావాలి. మహిళల స్వయం ఉపాధికి శిక్షణా కేంద్రాలు ఏర్పాటుచేసి, సబ్సిడీ రుణాలు ఇప్పించాలి. మా ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజి, తాగునీటి సమస్యలను పరిష్కరించాలి. అర్హులైన వారందరికీ పెండ్లికానుక, ఒంటరి మహిళల పెన్షన్ అందించాలని విజ్ఞప్తి చేశారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళల భద్రత గాలిలో దీపంలా తయారైంది. లేని దిశాచట్టం పేరుతో మహిళలను జగన్ ప్రభుత్వం దారుణంగా మోసగిస్తోంది. పట్టపగలే మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేదు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈశాన్యరాష్ట్రాల తరహాలో మహిళల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం. మహిళల కష్టాలు తీర్చడానికి మహాశక్తి పథకాన్ని అమలుచేస్తాం. ప్రతిమహిళకు నెలకు ఆడబిడ్డ నిధికింద నెలకు రూ.2500 రూపాయల సాయంతోపాటు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాం. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు సబ్సిడీ రుణాలు అందిస్తాం. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తాం. ఎటువంటి కొర్రీలు లేకుండా పెండ్లికానుక, ఒంటరి మహిళల పెన్షన్లు అందచేస్తామని హామీ ఇచ్చారు.

**నారా లోకేష్ ను కలిసిన ఉద్దండపురం గ్రామస్తులు :** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఉద్దండపురం గ్రామంలో 3 మండలాల దాహార్తిని తీర్చేందుకు సీపీడబ్ల్యూఎస్ ఫేస్–4 ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనికోసం రూ.51కోట్లు అంచనా వేసి నిధులు మంజూరు చేసి శంఖుస్థాపన చేశారు. 75శాతం పనులు పూర్తయిన తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వైసీపి ప్రభుత్వం వచ్చాక మిగిలిన పనులను పూర్తిచేయకుండా నిలిపేశారు. దీనివల్ల 80 గ్రామాలకు తాగునీరు అందడం లేదు. కలుషితమైన నీరు తాగడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఉద్దండపురం రక్షిత మంచినీటి పథకాన్ని పూర్తిచేసి, మా 80గ్రామాలకు సురక్షితమైన నీటిని అందించాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ స్పందిస్తూ తమను ఎన్నుకున్న ప్రజలకు కనీసం తాగునీరు అందించిన దివాలాకోరు సిఎం జగన్ అని విమర్శించారు. ప్రజలకు తాగునీరు అందించేందుకు జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం నిధులిస్తే, వాటిని ఉపయోగించుకోలేని అసమర్థ ప్రభుత్వం అధికారంలో ఉండటం దురదృష్టకరమన్నారు. టిడిపి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ఇంటింటకీ కుళాయిల ద్వారా 24/7 స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని, ఉద్దండపురం రక్షిత మంచినీటి పథకాన్ని పూర్తిచేసి 80గ్రామాల దాహార్తి తీరుస్తామని హామీ ఇచ్చారు.

# మద్యం, ఇసుకలోనే కాదు.. విద్యాశాఖలోనూ భారీ అవినీతి

- జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**మంగళగిరి,కలంకౌంటర్ :** మద్యం, ఇసుకలో మాత్రమే అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రజలు అనుకున్నారు. కానీ, పేద విద్యార్థుల కోసం ఖర్చు పెట్టాల్సిన నిధులను కూడా వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ బ్యాంకు, కేంద్రం నుంచి విద్యాభివృద్ధికి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని వివరించారు. జగన్న విద్యా కిట్లలో రూ.120 కోట్ల అవినీతి జరిగిందని, ఆ నిధులను ఉత్తరాంధ్ర, తాడేపల్లి, రాయలసీమ ప్రాంతానికి తరలించారని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నిర్ధారించిందని తెలిపారు. అమ్మ ఒడిలో కూడా మోసం జరిగింది. స్కూల్ మెయింటెనెన్స్ కోసం ఒక్కో విద్యార్థి రూ.వెయ్యి చొప్పున ఇచ్చారు. ఆ నిధులు రూ.180 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు చెల్లించలేదు. సమగ్ర శిక్ష అభియాన్ కింద రాష్ట్రానికి ప్రపంచ బ్యాంకు రూ.700 కోట్ల ఎయిడ్ ఇచ్చింది. కేంద్రం, ఇతర సంస్థల నుంచి రాష్ట్రానికి రూ.6వేల కోట్లు వచ్చాయి. ఏడాదిలోనే కార్యక్రమాలు పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. 27 నెలలు పూర్తయినా కార్యక్రమంలో పురోగతి లేదు. నాడు–నేడు రెండో విడతలో 13,860 అదనపు పాఠశాల గదులు నిర్మిస్తామన్నారు. కానీ, ఇప్పటి వరకు 612 అదనపు పాఠశాల గదులు మాత్రమే పూర్తయ్యాయి. పాఠశాలల్లో 6,001 ప్రహరీల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఇప్పటి వరకు 600 ప్రహరీలు మాత్రమే పూర్తయ్యాయి. రాష్ట్రంలో 23,221 పాఠశాలలకు గాను.. 1,174 స్కూళ్లలోనే సౌకర్యాలు కల్పించారు. విద్యాశాఖలో కనీసం 10శాతం పనులు పూర్తి చేయలేదు. స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం కింద కేంద్రం నిధులు ఇచ్చింది. పాఠశాలల్లో 49,293 మరుగుదొడ్లు పూర్తి చేసినట్టు నివేదిక ఇచ్చారు. కేంద్రం, ఇతర సంస్థల నుంచి వచ్చిన రూ.6వేల కోట్లలో రూ.3,747 కోట్లు ఖర్చు పెట్టారు. ఎప్పుడూ వ్యక్తిగత విమర్శలు చేసి తప్పించుకునే సీఎం జగన్ ఈ అంశాలపై స్పందించాలి. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.


# ఏడవ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



**కందుకూరు,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావులి ఆధ్వర్యంలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కందుకూరు 7వ వార్డు.. విక్కిరాలపేట రోడ్డు, విజయ బాలాజీ కళ్యాణమండపం తూర్పు ఏరియాలోనిర్వహించారు. ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ పార్టీ నాయకులతో కలిసి మేనిఫెస్టోని వివరించారు. స్థానికులు వారి సమస్యలను నాగేశ్వరరావుకు వివరించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన మొత్తం డొల్ల అని, పైకి మంచి వాడిలా నటిస్తూ, బెదిరించి సర్వం దోచుకుంటున్నాడని విమర్శించారు. ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేదని విమర్శించారు. ఈసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు నాయుడు గారు చెప్పినట్టుగానే మినీ మేనిఫెస్టోను అమలు చేసి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారని నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గౌస్ బాషా, రూబీ, ఖాదర్ బాషా, ఖలీల్, యూనిస్, బెజవాడ ప్రసాదు, పొడపాటి మహేష్, షేక్ మున్నా, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, పులి నాగరాజు, షేక్ షరీఫ్, బద్దిపూడి శికామణి ముప్పవరపు వేణు, మచ్చ మనోహర్, గుమ్మ శివ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దేవకికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజీ వెంకటేష్





వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు షిరిడీలో ఘనంగా జరిగాయి. పుట్టినరోజు అనంతరం దేవకి వెంకటేశ్వర్లు కర్నూలు లో మాజీ రాజ్యసభ సభ్యులు, పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ ఇంటికి వచ్చిన సందర్భంగా టీజీ వెంకటేష్ దేవకి ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ వాసవి సత్రాలను అందరి సహాయ సహకారంతో దేవకి వెంకటేశ్వర్లు ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. వాసవి మాత ఆశీస్సులతో భవిష్యత్తులో అయోధ్యలో, అరుణాచలంలో వాసవి సత్రాలను నిర్మించాలని, షిరిడీలో కూడా నూతన వాసవి సత్ర భవనాన్ని త్వరగా చేయాలని టీజీ వెంకటేష్ ఆకాంక్షించారు. దేవకి మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన టీజీ వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. టిజి వెంకటేష్ సహాయ సహకారాలతో,వారి సూచనలతో, ఆర్యవైశ్య నాయకుల సూచనలతో వాసవి సత్రాలను అభివృద్ధి చేయటానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరు లక్ష్మయ్య, బచ్చు విలాస్ తదితరులు పాల్గొన్నారు.

**–రవికుమార్,9346935672**

# ప్రజావాణికి అనూహ్య స్పందన

- వినతులు స్వీకరించిన రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**తెలంగాణ, కలంకౌంటర్ :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి అనూహ్య స్పందన లభించింది. అర్జిదారు ల సమస్యలను పరిష్కరించటా నికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రా ష్ట్ర దేవాదా య, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ప్రజావాణి కి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని , వారి అర్జీలను తీసుకున్నారు. ప్రతి అర్జికి ఒక నంబర్ ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. అలాగే అర్జిదారుల రిఫరెన్స్ కొరకు వారి సెల్ ఫోన్ నంబర్ కు సంక్షిప్త సందేశం పంపుతున్నట్లు తెలిపారు. ప్రజావాణి నిర్వహణను జలమండలి ఎం.డీ దాన కిషోర్, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి ముషారఫ్ అలీ, ఆయుష్ డైరెక్టర్ హరిచందన, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు. మహాత్మా జ్యోతి బా పూలే ప్రజాభవన్ నందు ఇకనుండి వారానికి రెండు రోజులు పాటు ప్రజావాణి నిర్వహించనున్నట్లు ప్రజాభవన్ అధికారులు వెల్లడిం చారు. ప్రతి మంగళవారం , శు క్రవారం రోజుల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి జరుగుతుంది. ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుండి విజ్ఞాపనలు ఇచ్చుటకు ప్రజాభవన్ కు చేరుకోవాలని అర్జిదారులకు అధికారులు సూచించారు. ఈ శుక్రవారం 15 వ తేదీన ప్రజావాణి వుంటుందని అధికారులు వెల్లడించారు.

# గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తికి జైలు శిక్ష

**గుంటూరు,కలంకౌంటర్ :** కోర్టు ఆదేశాలు పాటించని గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జైలు శిక్ష విధించింది. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని యడవలి వారి సత్రాన్ని అక్రమంగా ఆక్రమించుకొని ఎటువంటి లీజ్ చెల్లించకుండా స్కూల్ను నడుపుతున్నారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు పిటిషనర్లకు రూ.25 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. అయితే ఆ ఆదేశాలను మున్సిపల్ కమిషనర్ అమలు చేయడంలేదంటూ పిటిషనర్ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన హైకోర్టు.. మున్సిపల్ కమిషనర్ కీర్తికి నెల రోజుల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించింది. జనవరి 2న హైకోర్టు రిజిస్ట్రార్ వద్ద లొంగిపోవాలని ఆమెను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com